# ఆచారి ఎలా తయారయాడు

పున్నమరాజు వీరరాఘవరావు.

చలివీది మాహాఘోరం. ఎత్తులుచూస్తే చాలపెద్దవి. యమ్. బి. బి. యస్. చదువుదామని బి. ఏ., బి. యల్., చదువుదామనీ. మొదట ఆచారి చదువుకొనుటకు వచ్చినపుడు చాల అమాయకత్వంగా ఉండేవాడు. కాలచక్రం తిరిగింది. చిన్నవాళ్లు పెద్దవాళ్ళవడం సహజమే. ఆచారి వయస్సులో చిన్నవాడేకాని గుణములలో భీష్ముడనియే చెప్పవచ్చును కబుర్లు చూస్తే, ఎప్పుడును కాఫీహోటలునకు వెళ్ళనట్లు సిగరెట్లు కాల్చనట్లు, కిల్లీలు వేయనట్లు చెపుతాడు. కాలచక్రం మారడంవల్ల ఈవిషయాల్లో కూడా అసమాన ప్రజ్ఞావంతు డనిపించుకున్నాడు. తండ్రి, పాపం మావాడు బుద్ధిగా విజయనగరంలో చదువుకుంటున్నాడనుకొనేవాడు. ఆచారి చదువు విషయములో చూస్తే ఎప్పుడును స్కూలుముఖమే ఎరుగడు. ఆచారికి ఒకచేగది. హోటల్లో భోజనం. ఆగదిలో చదువు, పడక. ఆగదికెదురుగుండా ఒక ప్లీడరుగారు ఉండేవారు. వారిది చాలా పెద్దకుటుంబం. ఆకుటుంబంలో ఒకపిల్ల ఉన్నది. సుమారు ఇరువది సంవత్సరములుంటా యాపిల్లకి. ఆమె కొంచెమాంగ్లభాష నేర్చుకొంది పేరు "లలిత" ఒకమాటాచారాపిల్లని చూచాడు. ఆపిల్లని ప్రేమించేడు. ఆపిల్లకూడా ఆచారిని ప్రేమించింది. ఆచారి ఒక కాగితముమీద ప్రేమాస్పదమును సూచించుసంగతి వ్రాసి ఆపిల్ల గదిలోకి విసరేను. ఆపిల్ల ఆఉత్తరమును చూచి ఇట్లని చదివెను.

మై డియ్యర్ లవ్,

నిన్ను చూచినది మొదలు నామనస్సు నాలోలేదు. నామనస్సును నీవు దొంగలించితివి. ఇకదాచనేల. నన్ను నీవానిగ జేసుకొనుము.

ఇట్లు నీప్రియుడు,

ఆచారి.

ఈవుత్తరము చూడగానే లలితకు సినీమా యింజను వేడెక్కినట్లు వేడెక్కింది. లవ్ ఈజ్ బ్లైండ్. ఎవరికైనా ప్రేమఅంటే స్వర్గలోకమే. వెంటనే లలిత ఒక కాగితమునుతీసి ఇట్లని వ్రాసి ఆచారి గదిలోనికి విసరింది.

మై డియ్యర్ లవర్,

నీ ఉత్తరము చూచితిని. నీయిష్టమే, నాయిష్టము ఈరాత్రి పది గంటలకు బూచయ్యగారి తోటలోనికి రమ్ము.

ఇట్లు నీప్రేమదొంగ

"లలిత"

ఈవుత్తరం ఆచారి చూచి అపరిమితానందు డైపోయాడు. ఒడలు మరచిపోయేడు. ఈరాత్రి స్వర్గంలోనికి వెళతాం అనుకున్నాడు ఆచారి. రాత్రికోసం ఎదురు చూస్తున్నాడు. వేగరమే హోటలుకు వెళ్ళి భోజనం చేశాడు. లలితకూడా భోజనం చేసింది. ఒక గ్లాస్కొచీర, సిల్కురవిక ధరించింది. ముఖాన్న ఫేస్‌పౌడరు రుద్దింది. తోటలోనికి వెళ్ళింది. ఆచారి ఒక లుంగీ, ఒక సిల్కుమట్టు, కలకత్తా స్లిప్పర్సు ధరించేడు. నోట్లో కిళ్ళీ పెట్టేడు సిగరెట్టు కాలుస్తూ తోటలోకి వెళ్లేడు. ఇద్దరు తోటలోనికి సమావేశమైనారు. వారిద్దరు కొంసేపు సరస సల్లాపాల్లో మునిగేరు.

మన్మథుని బాణములకు గురియైరి.

"..............."

సుమారు నాలుగు గంటలాయెను. ఎవరింటికి వారు మరలేరు.

తారోగాల్లో చాలారకాలున్నాయి. అందులో ముఖ్యమైయునది ఆ మ్యాథు లౌటఫాయిడ్. ఆచారికి యిదే సంకటం తండ్రికి, కొంతమట్టుకు ఆచారి సంగతి సూచన్‌గా తెలిసింది. డబ్బుపంపడం తగ్గించేను. ఆచారి మంచి కిలాడీగాడు. ఆచారిచేతిని రెండువుంగరాలున్నాయి ఒకఉంగరం అమ్మేను రెండోఉంగరం చెరిపి రెండుఉంగరాలు చేయించేను తండ్రి అసలే సొమ్ము పంపడం మానేసాడు. అప్పుడు ఆచారి, తండ్రికి పద్యాలు చేసి కవరులో పెట్టి పంపడం మొదలెట్టేను. ఒకనాడు తండ్రికి ఒకకవరువచ్చింది. ఆకవరులో ఒక పద్యముంది. ఆపద్యం ఇట్లని చదివేను.

సీ॥ విజయనగరం నేను విద్యాభివృద్ధికై
పరుగులిడుచు పోతి పణతికొరకు
విజయనగరం నేను విద్యాభివృద్ధికై
సంతసించిపోతి చానకొరకు
విజయనగరంనేను విద్యాభివృద్ధికై
యిలువీడిపోతినే యింటికొరకు
విజయనగరంనేను విద్యాభివృద్ధికై
అడుగునేపోతి అతివకొరకు

ఈపద్యంచదువగానే తండ్రి గుండెనీరైపోయింది. వెంటనే బయలుదేరేడు విజయనగరం మధ్యను అనేక ఆలోచనలు చేయుచు ఆచారి గదిదగ్గరకు ప్రవేశించి తలుపు తట్టాడు ఆచారి కళ్లు నులుపుకుంటూ తలుపు తీసేడు. ఆచారి గుండె ఝల్లుమన్నది. తండ్రిగదిలోకి ప్రవేశించేడు. వారిద్దరకు చాలచర్చ జరిగింది. ఆప్రశ్నోత్తరములు ఇచట వ్రాసి పాఠకమహాశయులకు విసుగు పుట్టించుటకు నాకిష్టములేదు. తుదకు ఆచారిని తండ్రి స్వగ్రామమునకు తీసికెళ్ళేడు. అహా! కాలచక్రం! ఎటువంటాచారి! ఎలాంటి యారయాడు!.

---

## మా విశ్వం

శ్రీపాద సత్యనారాయణ.

మధ్యాహ్నం 4-30 గంటలయింది. కొంచం కాఫీ తాగి నిరుద్యోగకమిటీపార్టుమెంటులో వున్న మెంబర్లందరమూ పీకారుబయలుదేరాము కోష్టుసైడుకి 5-30 గంటలకల్లా బస్సువచ్చింది. మాఫ్రెండు ఒకడు చదువుచాలించి పట్నం నుండి వచ్చాసాడు. ఎమిరా? అంటే స్కూలులో జాయిన్ కాలేదన్నాడు డాబుగా! దీనిరహస్యము మాకు తెల్సుగా. ప్రస్తుతం స్కూలు ఫయినల్ పరీక్ష ముచ్చా ముమ్మారన్నట్టు, మాదేళ్ళెగా! నాలుగవయేడు ఎట్లా జాయనోతాడురి స్వస్తి చెప్పాడు చదువుకి ఇక ఉద్యోగప్రయత్నం! స్వస్థలంలో యుంటే కొంచెం ఖర్చుతగ్గుతుందని రామపురం చేరేడు. మేమందరము షైరునుంచి యింటికివచ్చేసాము.